# కడప 'ఉక్కు'పై ఊసే ఎత్తని సిఎం




**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్, కడప జనవరి 19:** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని, కడప జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం చంద్రబాబు ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడకుండా వెళ్ళిపోవడం ఆయనకే చెల్లిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ . బాబురావు పేర్కొన్నారు. ఆదివారం ఆర్.కె. నగర్ లోని సిపిఎం కార్యాలయంలో 27వ రాష్ట్ర మహాసభల సంద ర్భంగా 'కడప జిల్లా సమగ్ర అభివృద్ధి-ప్రజా ప్రణాళిక' అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెను కబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని తెలి పారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టు నిర్మిస్తామని సిఎంచంద్రబాబు నాయుడు చెప్పడం ప్రజలను మోసగించడమే అన్నారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలు రద్దు, రైతు పోరాటాలు, ఎర్రజెండా వల్లే సాధ్య మైందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు పోరాటాల్లో ముందు ఉంటారని తెలిపారు. సమగ్రాభివృద్ధి కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళదామని పిలుపునిచ్చారు. కడపలో రాష్ట్ర విభజన హామీ మేరకు సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల 30 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, అనుబంధ పరిశ్రమల వల్ల లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రాజధాని అమరావతి తో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇచ్చామని, అమలులో విఫలమైందని విమర్శించారు. గల్లా పెట్ట ఖాళీగా ఉందని ప్రభుత్వానికి ఇప్పుడు తెలిసిందా అని ప్రశ్నించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని చెబుతూనే, ఉన్నవి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మోడీ, బాబు పాలనలో కార్పొరేట్లకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో ప్రజల మధ్య మత ద్వేషాలను రెచ్చ గొట్టడం, ప్రజలను విభజించడం, మహిళల పట్ల వివక్ష చూపడం సరికా దన్నారు. విద్యుత్ బిల్లుల మోత నాలుగు రకాలుగా ప్రజలపై వేస్తున్నారని చెప్పారు. ఇళ్లకు ఆదాని స్మార్ట్ మీటర్లు వస్తున్నాయని తెలిపారు. వీటిని అడ్డుకుం టామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో నిర్వహించే సిపిఎం రాష్ట్ర మహాసభల్లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాన్ని నిలదీస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు రామమోహన్, మనోహర్, శివకుమార్, అన్వేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి పోరాటాలను నిర్వ హిస్తామని పేర్కొన్నారు. వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. మైనింగ్ పరిశ్రమలు నెలకొల్పాలని చెప్పారు. అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ నిర్మించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ఏఈఈ మృతి



**కడప, పెన్ పవర్ జనవరి 19:**కడప నగరం అంగడి వీధికి చెందిన ధారా నాగరాజు వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్లో ఏఈఈ విధులు నిర్వర్తిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. స్నేహశీలి మూర్తిభవించిన వ్యక్తి సేవాకర్త చిరునవ్వులతో అందర్నీ పలకరిచేవాడని, అంతలోనే మృతి చెందడం ఆ కుటుంబంలో అల్లకల్లోలం ఏర్పంది.

ధారా నాగరాజు క్రికెట్ ఆడుతూ స్టేడియంలోనే చనిపోయాడు. నాగరాజు సేవా కార్యక్రమాల కొరకై ఒక ట్రస్టును కూడా ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు అందరూ శోకసముద్రంలో పడ్డారు.

# మానవతా సంస్థ





**కడప, పెన్‌పవర్ జనవరి19:** కడప పట్టణంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో మానవతా సంస్థ నెలవారి సమావేశం డాక్టర్ అవటాల రామాంజుల రెడ్డి అధ్యక్షతన జరిగినది. వీరు మాట్లాడుతూ విలువలు తరిగిపోతున్న నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా మానవతా చేస్తున్న పవిత్రమైనటువంటి సేవా కార్యక్రమాలు సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయి.

రాటాల గోపి సెంట్రల్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ మానవతా సంస్థ చేసే కార్యక్రమాలు మెచ్చి దాతలు తమంతట తామే ముందుకు వచ్చి సహకారం అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయుచున్నాము. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాయి విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ మైథిలి మరియు భర్త భూపతి రాయల్ , అవ్వరు రమేష్ , కేశవరెడ్డి పని కుమార్ మాట్లాడుతూ మానవతా చేసే సేవలు దైవిక కార్యక్రమాలని, నిస్వార్థమైన సేవ చేస్తున్నందువలన,మా వంతు సహకారం అందిస్తున్నామని తెలియజేశారు. నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నిహారిక విశిష్ట అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ మానవతా చేసే సేవలలో మా డిపార్ట్మెంట్కు సంబంధించిన పర్యావరణ పరిరక్షణ సమాజానికి ఎంతో ముఖ్యమైనదని దానికోసం మేము కూడా మానవతా సంస్థ తో కలిసి పనిచేస్తామని మా వంతు సహకారం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. రిటైర్డ్ ఎంఈఓ నారాయణ రెడ్డి ,మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత బంధువులు కూడా దగ్గరకు రాని నేటి సమాజంలో మానవతా సంస్థ సభ్యులు చేసే కార్యక్రమాలు చాలా దైవికమైన వని కొనియాడారు. ఈ కార్యక్రమాల పట్ల స్పందించి స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా కుటుంబ సభ్యులు అందరూ ప్రతి నెల నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల యందు జరుపుకోవాలని అదృష్టం అని కళాశాల కరస్పాండెంట్ బైరెడ్డి రామకృష్ణారెడ్డి , మానవతా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.


## వేమన విశ్వ కవి,కవితా ఖడ్గ తిక్కన: తులసిరెడ్డి



**కడప, పెన్‌పవర్ జనవరి19:**వేమన మహా కవి,మహా యోగి,గొప్ప స0ఘ సంస్కర్త అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు.

మహా కవి వేమన 374 వ జయంతి కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేమన విశ్వ కవి అన్నారు.ఆయన పద్యాలు సార్వజనీనం,సార్వ కాలీనం,సార్వప్రాంతీయం అని కొనియాడారు. సమాజం లోని మూఢాచారాలు ,అరాచకాలను,అకృత్యాలను,అన్యాయాలను, డాబు దర్పాలను తన కవితా ఖడ్గం తో చీల్చి చెండాడిన కవితా ఖడ్గ తిక్కన అన్నారు. వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి. స్థానిక సామెతలు,లోకోక్తులు,జాతీయాలు ఆటవెలది రూపం లో నాట్యం చేస్తాయి. వేమన పద్యాలు ఒక్కొక్కటి ఒక బ్రహ్మాస్త్రం. అటు దేశం లో,ఇటు రాష్ట్రం లో మత,కుల రాజకీయాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేమన పద్యాలు,సూక్తులు,ప్రబోధాలు సమాజానికి ఎంతో అవసరమని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్, రాజు, ఐచర్ రమణ, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన పద్యాలు



1.ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు
చూడ చూడ రుచులు జాడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయ
విశ్వధాభిరామ, వినుర వేమా!
ఉప్పు మరియు కర్పూరం రెండూ ఒకేలా ఉంటాయి,
కానీ రుచిని బట్టి రుచి భిన్నంగా ఉంటుంది
, పురుషులలో, స్వచ్ఛమైన పురుషులు భిన్నంగా ఉంటారు
ప్రియమైన సార్వత్రిక ఉదారత, వేమా వినండి!

**అర్థం:**
ఉప్పు మరియు కర్పూరం రెండూ చూడటానికి ఒకేలా ఉంటాయి కానీ వాటిని రుచి చూసినప్పుడు వాటి రుచులు వేరుగా ఉంటాయి.అలాగే సమాజంలో పురుషులు ఉంటారు కానీ వారిలో స్వచ్ఛమైన మనుషులు భిన్నంగా ఉంటారు.

2.గంగి గోవు పాలు గరితడైనను చాలు
కడివెడైననేమి ఖరము పాలు
భక్తి కలుగు కూడు పట్టెడైనా చాలు
విశ్వధాభిరామ, వినుర వేమా!
ఒక గరిట దేశీ ఆవు పాలు సరిపోతుంది
, ఒక కుండలో గాడిద పాలు అందుబాటులో ఉన్నా,
అది ప్రేమతో వడ్డించినప్పుడు కొంచెం ఆహారం సరిపోతుంది
ప్రియమైన సార్వత్రిక ఉదారత, వేమా వినండి!

**అర్థం:**
ఒక కుండ గాడిద పాల కంటే ఒక గరిటె దేశీ ఆవు పాలు మేలు. అదేవిధంగా కాస్త ఆహారం ప్రేమతో అందిస్తే సరిపోతుంది.

3.ఆత్మశుద్ధి లేని ఆచారమది ఎలా
భండశుద్ధి లేని పాకమది ఎలా
చిత్తశుద్ధి లేని శివపూజలేలరా
విశ్వధాభిరామ, వినుర వేమా!
అంతర్గత స్వచ్ఛత లేకుంటే

## సమతను,మమతను పెంచిన మహాకవి : వేమన



**కడప, పెన్ పవర్ జనవరి19:** అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలను జ్ఞానం వైపు మరల్చి వారిలో సమతను, మమతను పెంచిన మహాకవి వేమన అని కడప రెడ్డి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి పద్మనాభ రెడ్డి అన్నారు. వేమన జయంతి సందర్భంగా కడప రాజీవ్ మార్గంలో ఉన్న వేమన విగ్రహానికి రెడ్డి సేవా సమితి కార్యవర్గం వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాగిరెడ్డి మాట్లాడుతూ వేమన నాటి సమాజంలో స్పృశించని అంశం అంటూ లేదని,ప్రతి రంగాన్ని ఆయన పరిశీలించి సులభమైన పద్యాల ద్వారా ప్రజలకు బోధ చేశారని అన్నారు. ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ కడప పట్టణం లో రెడ్డి సేవా సమితి ద్వారా వేమన విగ్రహాన్ని నెలకొల్పడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వేమన సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేటందుకు సరళ మనోజ్ఞంగా ఆట వెలది పద్యాలల్లో ప్రగాఢ సత్యాలను విప్పి చెప్పారని,గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండే ఉపమానాలే ఆయన పద్యాల్లో ఉపయోగించారన్నారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య ఎం రామకృష్ణారెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం సహ ఆచార్యులు కొవ్వూరు రామసుబ్బారెడ్డి, శివ శంకర రెడ్డి,ఓవి రెడ్డి, వెంకటరెడ్డి,రమేష్ రెడ్డి,ఎం సుబ్బిరెడ్డి, మధుసూధన రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి, శివన్నారాయణ రెడ్డి, పద్మప్రియ చంద్రా రెడ్డి,సూర్య రెడ్డి, కృష్ణారెడ్డి, దేవిరెడ్డి రామచంద్రారెడ్డి, రెడ్డి హాస్టల్ విద్యార్థినిలు, సాహితీ మిత్రులు, తెలుగు అధ్యాపకులు నాగిరెడ్డి,వేమన అభిమానులు పాల్గొన్నారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ అన్నదాన కార్యక్రమం

## పుత్తాఅఖిల్ రెడ్డి.కడప





**కడప, పెన్‌పవర్ జనవరి19:**కడప ప్రకాష్ నగర్ లో శివారెడ్డి స్థాపించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ లో నెలకొని ఉన్న వివిధ పాఠశాలల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు అన్ని తామై నిర్వహిస్తున్నటువంటి శివారెడ్డి ఆవశ్య విద్యాలయంలో ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నటువంటి మొదట విద్యాలయా సెక్రటరీ సువర్ణ , అధ్యాపక బృందానికి, మొదట వారికి శుభాకాంక్షలు తెలియజేసి, అనాథల విద్యాలయంలో పుత్త అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది. ఇటువంటి కార్యక్రమములను నిర్వహించడం చాలా ఆనందంగా ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులు . ఈ కార్యక్రమంలో సుజాత రెడ్డి, కల్లూరు రోహిత్ రెడ్డి, మోహిత్ రెడ్డి కృష్ణారెడ్డి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి కె శ్రీనివాసరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి నక్క ఆనందకుమార్ మరియు రమణమూర్తి, ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, బేడమండపం ప్రదక్షణం చేశారు. అంతరాలయంలో పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

